AK NEWS తెలుగు

# ఏ కే న్యూస్

జాతీయ దిన పత్రిక

నిజం... నిర్భయంగా... సమాజం కోసం...

మంథని - పెద్దపల్లి జిల్లా | సోమవారం, సెప్టెంబర్ 28, 2025 | పేజీ : 1 | సంచిక : 12

# ట్రాలీ ఓనర్స్ సొసైటీ అధ్యక్షుడిగా కొప్పుల దుర్గ ప్రసాద్




నూతన కార్యవర్గ సభ్యులతో ట్రాలీ ఓనర్స్ సొసైటీ అధ్యక్షుడు కోప్పుల దుర్గ ప్రసాద్

**మంథని, సెప్టెంబర్ 28 (ఏ కే న్యూస్ ప్రతినిధి):** స్వయం కృషి ఫ్రెండ్స్ మంథని మండల ట్రాలీ ఓనర్స్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొప్పుల దుర్గ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మేదరవేన మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా మంథని శ్రీధర్, కోశాధికారిగా మూగ మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా ఒల్లాల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కొప్పుల దుర్గ ప్రసాద్ మాట్లాటుకు తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్రాలీ ఓనర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాలీ ఓనర్ల సమస్యల పరిష్కారానికీ, సొసైటీ అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యులందరూ ఐక్యంగా ఉండి సొసైటీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, ట్రాలీ ఓనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.